



# కోమలి కోరిక

వై. రాంబాబు

శాయి

గార్డు పచ్చజెండా ఊపాడు. ప్లాటుఫారం మీద పచార్లు చేస్తున్న పాసింజర్లందరూ పెట్టెల్లోకి దూకారు. అంతకు ముందే ఎక్కేసి కూచున్న వాళ్లు తాపీగా సిగరెట్లు వెలిగించారు. బండి కూతేసి బయలు దేరింది.

హనుమంతరావు చేతిలో సిగరెట్టు పక్కని బయటికి విసిరేసి, ట్రావెలింగ్ బేగ్‌ని కాళ్లతో వెనక్కు తన్ని, గార్డినర్ పుస్తకాన్ని అరవయ్యేడో పేజీలోంచి చదవడం ప్రారంభించాడు.

కోర్టులో వాదన సాగుతోంది.

కోమలి ఒకర్తు కోటీశు తనయుణ్ని ప్రేమించింది. అతగాడికి ఆ అబలను వివాహమాడేందుకు ధైర్యం చాల్లేదు. అతివ అతి బలవంతం చేసింది. పిచ్చి కోపంతో అతగాడు నే పెళ్లిచేసుకోను పొమ్మన్నాడు. సరిగ్గా ఆ రాత్రే అబ్బాయి యిహలోకాన్ని విడిచి పెట్టేశాడు. అమ్మాయిని పోలీసులు అరెస్టు చేశారు.

హనుమంతరావు డెబ్బై ఒకటవ పేజీలో తొలి అక్షరం ప్రారంభించబోతూ ఆగి, తొడమీద పుస్తకాన్ని జాగ్రత్తగా పడుకోబెట్టి, లాల్చీ జేబులోంచి ఖరీదైన సిగరెట్ తీసి నోట్లో పెట్టుకుని, అగ్గిపుల్లతో సిప్పంటించి ఒక్క గుక్కెడు పొగ పీల్చుకున్నాడు పొగ విడుస్తూ సోయగంగా బెర్తు మీదికి చూచాడు.

త్రీటైర్ స్లీపర్‌లో ఆ బెర్తు మీద ఒక అందమైన అమ్మాయి సాక్షాత్కరించింది.

హనుమంతరావు కళ్లెట్టి అప్పగించి చూచాడు.

ఇతగాడు పరీక్షగా చూస్తూ ఉండడం గమనించి సుందరి కూడా చూపులటే తిప్పింది. ఆ పాప కనుపాపల్లోంచి రెటీనా మీద హనుమంతరావు బొమ్మ పడగానే ఆ బొమ్మ చటుక్కున లేచి కూచుంది. కూచుని, కూలంకషంగా చూచింది.

'హలో!' అని ఎదురుగ్గ కూచున్న అలినీలకుంతల పలకరించినంతట హనుమంతరావుకు మెలకువ వచ్చింది.

'నిజంగా నువ్వేనా?' అన్నాడు కలలో మాట్లాడుతున్నట్లు.

'అదే నేనూ అడగబోతున్నాను. నిజంగా నువ్వేనా?' అని అడిగింది అపరంజిబొమ్మ.

హనుమంతరావు సిగరెట్ బయటికి విసిరేశాడు. గార్డినర్‌ని పక్కకి తోసేశాడు.

'బాగున్నావా?' అని అడిగాడు.

బాయిక నవ్వింది.

'అతి భయంకరంగా ఉన్నాను. నువ్వు కూడా కులాసాగా ఉన్నావని నీ ముఖపద్మం చెబుతోంది. అది సరే—అయ్యవారేం జేస్తున్నారు? హైదరాబాదులోనే ఉంటున్నారా?'

'హైద్రాబాదులోనే ఫలానా డిపార్టుమెంటులో అసిస్టెంటు డైరెక్టర్గా ఉంటున్నారు''

ఒకరి ముఖాలొకరు చూసుకుంటూ కాస్సేపు కూచున్నారు. పెట్టెలో మిగతా జనం వీళ్లిద్దరినీ కొంచెం పరీక్షగా పరికించారుగాని— మళ్లీ ఎవళ్ల మాటల్లోకి వాళ్లు జారుకున్నారు.

హనుమంతరావుకు ఆ అమ్మాయి కన్పించగానే ఏదో తెలియని ఆనందం కలిగినట్టుగా అతనిముఖంలో స్పష్టంగా కనిపిస్తోంది. అతను తనమాటల్లో కూడా ఆ అనుభూతినే వ్యక్తం చేశాడు. అతని మాటలకు ఆమె నవ్వింది.

'ఒకసారి నిన్ను చూస్తే బాగుండునని చాలాసార్లు అనిపించింది నాకు. అయినా నువ్వెక్కడున్నావో ఏమో అనుకున్నాను. ఇలా అకస్మాత్తుగా కన్పిస్తావని ఎప్పుడూ అనుకోలేదుసుమా!'

'నేనుమాత్రం అనుకున్నానా భారతీ! నిజంగా నాకివ్వాళ చాలా ఆనందంగా ఉంది. అకస్మాత్తుగా తుఫానువట్టి చెండ్రోజాలు సర్వజనాన్నీ గడగడలాడించేసి అంత అకస్మాత్తుగానూ తగ్గిపోయిన తరవాత ఎంత ప్రశాంతంగా ఉంటుందో అంత హాయిగా ఉంది. ఇంత ఆనందాన్ని ఎప్పుడూ ఎరగను' అన్నాడు హనుమంతరావు.

ఆమాట ఏవిధంగా అన్నాడో అతనికే తెలీదు. అనేసిన తరవాత నిజంగా నేనీ మాట అన్నానా అనుకున్నాడు. ఎలా అనగలిగాను అని ఆశ్చర్యపోయాడు.

భారతి ఆమాటకు ఆశ్చర్యపడలేదు. ఏదో ఒకరోజున హనుమంతరావు నోటమీదుగా అటువంటిమాట వినగలనని ఆమెకు తెలుసు. ఆ అవకాశంకోసమే ఎదురుచూస్తూ ఉంది. అనుకోకుండా అటువంటి అవకాశం నేటికి కలిగింది.

'నువ్వు ఒక్కత్తెవే బయలుదేరావేం? మీ ఆయనకి శలవు దొరకలేదా?' అని అడిగాడతను.

'వాళ్లాయన' ప్రసక్తి రాగానే ఆమె కొంచెం బాధపడుతుందని అనుకున్నాడతను. కాని భారతిముఖంలో అటువంటి ఛాయలేవీ కనిపించకపోవడమే గాకుండా చిరునవ్వు ఆమె అందమైన ముఖంమీద వెలుగుతూండడం గమనించి అతను చాలా బాధపడ్డాడు.

'నేను మా స్నేహితురాలి పెళ్లికి వైజాగ్ వెడుతున్నాను. ఆయన పెళ్లికి రానన్నారు. అందుకని ఒంటరిగానే ప్రయాణమయ్యాను'

ఆయన పెళ్లికి రానన్నారట! అంటే యిద్దరికీ అభిప్రాయ భేదాలున్నాయన్న మాట! లేకపోతే యిద్దరూ వెడితే ఖర్చు ఎక్కువగా అవుతుందని కాబోలు అతగాడు ప్రయాణం మానుకున్నాడు అని ఆలోచించసాగాడు హనుమంతరావు.

'మీకు పిల్లలా?' అని అడిగింది భారతి.

భారతి ప్రశ్నకి అతనేం మాట్లాడలేదు. అతని పరధ్యానానికి ఏ విధంగా భాష్యం చెప్పుకోవాలో భారతికి అర్థం కాలేదు.

ఆమె ఆవిధంగా ప్రశ్నించగానే హనుమంతరావుకు అతని భార్య జ్ఞాపకంవచ్చింది. ఆమె రోగిష్టిమనిషి. ఎప్పుడూ ముక్కుతూ మూల్గుతూఉంటుంది. మందు తీసుకోకుండా ఆమెకు రోజు గడవదు. ఎప్పుడూ ఏదో జబ్బుతో బాధపడే భార్యఅంటే హనుమంతరావుకు కొంచెంకూడా విసుగులేదు. ఆమెఎడల అతనికి ఎనలేనిజాలి. ఎప్పుడూ అతనామెతో ఎంతో నెమ్మదిగా మాట్లాడుతూంటాడు. అయినా ఆమెకు భర్తఅంటే చాలాకోపం. ఎప్పుడూ భర్తను కసురుకుంటూ ఉంటుంది. మీ గురించే నా ఆరోగ్యం ఇలా పాడైందని విసుక్కుంటూ ఉంటుంది. ఆమె అలా తిట్టినప్పుడల్లా హనుమంతరావు వెర్రిగా నవ్వుతాడు తప్ప ఏమీ అనడు. అతనిభార్యకు హనుమంతరావు మీద అనుమానం లేకపోలేదు. అతడు తనని ఆస్తికోసం రాజకీయ ప్రాబల్యంకోసం మాత్రమే పెళ్లిచేసుకున్నాడని ఆమె నమ్మింది. భారతీ హనుమంతరావుల ప్రణయవృత్తాంతం ఆమెకెలాగు తెలిసిందో తెలిసిపోయింది. ఆవిషయం తెలిసినప్పటి నుంచి ఆమె అతని ఎదుట భారతిని ఎన్నోసార్లు ఎన్నోవిధాల తిట్టిపోసింది. ఇప్పటికీ హనుమంతరావు ఆమెదగ్గరకు వెడుతున్నాడని ఆమె అనుమానం. ఎప్పుడైనా రాత్రి ఆఫీసునుంచి యింటికి ఆలస్యంగా వచ్చినరోజున ఆమె అతన్ని నిలదీసి అడుగుతుంది. ఆ జీవుడు నవ్వి ఊరుకుంటాడు.

పిల్లల విషయమై అడిగితే హనుమంతరావు ఇంత ఆలోచిస్తాడని ఆమె అనుకోలేదు. ఎంతకూ అతను మాట్లాడకపోడం చూచి ఆమె కొక అనుమానం వచ్చింది. హనుమంతరావుగారి శ్రీమతికి ఒకరిద్దరు చిరంజీవులు పుట్టిపోతే అతడావిధంగా అమిత విచారంలో మునిగిపోయి ఉండవచ్చునని ఆమె అనుమానించింది.

రైలుబండి సికింద్రాబాదులో ఆగింది. జనం కోలాహలంగా పెట్టె దగ్గర చేరటాన్ని చూస్తూ కూర్చుంది భారతి. హనుమంతరావు ఆమె ప్రశ్నకు ఏవిధమైన సమాధానాన్ని ఇవ్వకుండానే ఆలోచిస్తున్నాడు.

రాజమండ్రిలో హనుమంతరావూ, భారతి కలిసి చదువుకున్నారు. ట్రైనింగ్ కాలేజీ వెనక లేన్లో ఆ రెండు కుటుంబాలూ ఉంటుండేవి. రెండు అద్దెయిళ్లకూ అర ఫర్లాంగు దూరమున్నా — వాళ్లిద్దరూ మాత్రం పరిచయమైన పదిరోజుల్లో అతి సన్నిహితులై పోయారు.

హనుమంతరావుకు గతం జ్ఞాపకం వచ్చి మరికొంచెం బాధ కలిగింది.

'అటువంటి స్వర్ణయుగం మళ్లీరాదు' అనుకున్నాడతను.

ఈ విధమైన ఆలోచనలతో హనుమంతరావు బాధపడుతూ ఉండగా భారతి కిటికిచూస్తూ కూర్చుండిపోయింది. ఆమెకు గతం గురించి బాధగాని వర్తమానంలో వ్యధగాని లేవు. ఆమె చేజేతులా ఏదీ కావాలని అంది పుచ్చుకోలేదు. జీవితం ఎలా నడిచినా అదే ఆనందం అనుకోడం సహజంకాదు. అందరూ ఆ మాదిరి మామూలు జీవితంనుంచి సంతోషాన్ని పొందలేరు.

హనుమంతరావు తన ఆలోచనలనుంచి తేరుకొని, 'మీ ఆయన ఏంచేస్తున్నాడో చెప్పావుకాదు' అన్నాడు.

ఆమాటకు అరవిందదళాయతాక్షి అరకోతగా నవ్వింది.

'నువ్వడిగితే నేను చెప్పకుండా ఉండ లేను. వారు ఎడ్యుకేషన్ డైరెక్టరేట్‌లో యుడిసీగా పనిచేస్తున్నారు. ఆయనపేరు త్రివిక్రమరావు, అప్పుడప్పుడు నాటకాల్లో వేస్తూంటారు.'

త్రివిక్రమరావు అనగానే హనుమంత రావుకు రవీంద్రభారతిలో చూచిన ఒకా నొక నాటకం కళ్లముందు కదలాడింది. చేయెత్తు పొడవు, అందమైన ముఖం, చెప్పుకోదగ్గ నటనాకౌశలంగల త్రివిక్రమ రావు జ్ఞాపకాన మెదలగానే హనుమంత రావుకు ఈర్ష్య కలిగింది.

'భారతీ! నీకు నిజం చెప్పకపోవడమేం! మాకు పిల్లల్లేరు' అని చాలా జాలిగా చెప్పాడతను.

అతి మెల్లగా అతను చెబుతూంటే ఆమె విని, మెదలకుండా కూచుంది.

'నువ్వు బియెడ్ అయ్యావుకదా!' అని హనుమంతరావే నిశ్శబ్దాన్ని భంగపరిచాడు.

'అదిప్పుడు బాగానే ఉపయోగిస్తోంది. రోజ్‌లో టీచర్‌గా పనిజేస్తున్నాను. అన్నట్టు మాకూ పిల్లల్లేరు' అని చెప్పిం దామె.

ఈవిధంగా సంభాషణ నిస్సారంగా మారిపోడంతో విసుగేసి రైలుబండి బయలు దేరింది.

కోలాహలం అణిగిందిగాని, పెట్టెలో జనం సంభాషణ అణగలేదు.

ఇంతసేపూ బెర్తుమీద కూచున్న భారతి కాళ్లు చాపుకు నిపడుకుంది. హనుమంత రావు ఆమెవంకే చూస్తున్నాడు.

భారతి నాన్నగారిపేరు నారాయణరావు. ఆయన స్కూలు టీచరుగా పనిజేస్తుండేవారు. భారతి, పద్మ యిద్దరే కూతుళ్లాయనకు. ఒకరోజు సాయంకాలంవేళ హనుమంతరావు యింటికి తిరిగొచ్చేవేళకు నారాయణరావు గారూ, హనుమంతరావు నాన్నగారూ వాలు కుర్చీల్లో కూచుని ఏదో విషయమై మాట్లాడుకుంటున్నారు. హనుమంతరావు పక్కగదిలోంచి ఆ సంభాషణ వినాలని ప్రయత్నించాడు.

'సరేనండి బావగారూ! మీరంతగా పట్టు బట్టి కూచుంటే నేనేమీ చెప్పలేను. ఇక మీయిష్టం' అని చెప్పేసి నారాయణరావు గారు వెళ్లిపోయారు.

సంగతేమిటో హనుమంతరావుకు అంతు పట్టలేదు. ఆమరునాడు భారతి విషయ మంతా విశదీకరించింది. పదిహేనువేల రూపాయలకు ఒక్కపైసా తక్కువైనా భారతీ హనుమంతరావుల వివాహం జరగ బోదట!

హనుమంతరావు గుండెల్లో రాయిపడింది ఆరోజునుంచి అతను భారతిని కలుసుకో డానికి భయపడ్డాడు. తండ్రికి ఎదురు చెప్పలేదు. చేజేతులా భారతిని వదులు కోలేదు.

ఓ అర్ధరాత్రి అతిప్రశాంతంగా ఆలో చిస్తే హనుమంతరావుకు తండ్రిమాటల్లో పరమార్థం బోధపడింది. ధనం యిను మగా ఈ నిఖిలప్రపంచమూ నడుస్తున్న వేళ, ప్రేమ అనీ అనురాగమనీ, ఆదర్శ మనీ ఏదో వ్యామోహంలో పడిపోయి అవ లీలగా సంపాదించగల వేలరూపాయిల్ని మట్టిపాలు చేసుకుని పెళ్లిచేసుకోడంకన్న అవివేకం మరొకటిలేదనిపించిందతనికి. రాజ కీయంగా పేరు ప్రఖ్యాతులున్న ఏపెద్ద మనిషి కూతురునైనా పెళ్లిచేసుకుంటే బంగారపుకోడివంటి ఉద్యోగమూ, వేలల్లో కరెన్సీనోట్లూ, ఎక్కితిరగడానికో పెట్రోలు తాగే వాహనమూ సొంతవౌతాయి. అప్పుడు బతుకు అతిసుందరంగా తయారౌతుంది.

ఈ ఆలోచనతో హనుమంతరావు మనస్సు కొత్తరూపం పొందింది.

అదృష్టమో దురదృష్టమో— అతన్ని అల్లుడుగా చేసుకోడానికి ఒక యమ్‌యల్‌ఏ గారు వర్తమానం పంపించారు. పదిహేను వేల కరుకులు హనుమంతరావు తండ్రిగారి చేతిలోపడ్డాయి.

రేపు రాత్రి తొమ్మిదిగంటలకు పెళ్లి అనగా భారతి, హనుమంతరావును ఏకాం తంగా అతని గదిలో పలకరించింది.

'కంగ్రాచ్యులేషన్స్ మిస్టర్ హనుమంత రావ్' అన్న సన్నని కంఠస్వరం విని, వెను దిరిగి, రాయైపోయాడు హనుమంతరావు. అతనికి నోటమాటలేదు. చెమటపట్టింది.

ఏం అనలేక — 'కూచో' అన్నాడు.

'కూచోను. వెళ్లిపోతాను' అంది భారతి.

తలూపాడు హనుమంతరావు.

భారతి మరి కోపం పట్టలేకపోయింది.


'నీకసలు హృదయం ఉందని నాకు నమ్మకం లేదు.' అంది.

హనుమంతరావు నిలువుగుడ్లేసి చూశాడు.

'ఇప్పటికైనా మించిపోయింది లేదు. భారతీ నేనూ ప్రేమించుకున్నామని నీ నాన్నతో చెప్పు. మీనాన్నకోసం నీయిష్టాన్నీ, ప్రేమనీ చంపుకోవలసిన పనిలేదు. డబ్బే ప్రధానం అనుకుంటే, నేను ఉద్యోగంచేసి కూడబెట్టి పదివేలిస్తాన్నీకు.'

అయినా హనుమంతరావేం మాట్లా డ్లేదు.

'ప్రేమించానన్నావు. అంటేఅర్థమేమిట తెలుసా నీకు. నన్నిట్లా నిలువునా ముంచి వేయడమే నీప్రేమకు లక్ష్యమైతే నేను ఆనందంగా వెళ్లిపోతాను. నీ నోరారా ఆ



కూడ చెప్పు. భారతీ! ఇదొక కొత్తరకం ప్రేమ అని చెప్పు. అప్పాటే లోకానికి చాటుతాను' అని ఆవేశంగా అరుస్తున్న భారతిని అతి బలవంతంగా గదిలోంచి బయటికి లాక్కువచ్చారు హనుమంతరావు నాన్నగారు.

జరిగిందంతా తలచుకున్నపుడు హనుమంతరావు ఎన్నోసార్లు పశ్చాత్తాపంతో కుమిలిపోయాడు. తన తప్పేమిటో అతనికి కమల మనస్సుని చూసినప్పుడుగాని తెలియలేదు.

మావగారిచ్చిన పదిహేను వేలుగాని, గజిటెడ్ ఆఫీసరు పోస్టుగాని హనుమంతరావుకు కొంచెమైనా ఆనందాన్ని కలిగించలేదన్నమాట ఎంత సత్యమో అటువంటి జీవితాన్నుంచి తప్పుకోడానికి అతను ఎంత మాత్రమూ ప్రయత్నించకపోడం కూడా అంతే నిజం. మొదటిసారి మధుపానం మహాచేదుగా ఉంటుంది. రెండోసారీ అలాగే ఉంటుంది. నాలుగైదుసార్లు తీసుకుంటే మాత్రం పానపాత్రలోనే స్వర్గలోక ద్వారాలకు వేసిన తాళం కప్పకు చెవి దొరుకుతుంది. హనుమంతరావు తన అసంతృప్తిలోను, దూషణ తిరస్కారాల్లోనూ చిరునవ్వును ఆయుధంగా చేసుకుని బతకడానికి అలవాటుపడిపోయాడు.

అతని మావగారిప్పుడు అమాత్యవర్యులు. ఫలానా మంత్రిగారి అల్లుడన్నదే హనుమంతరావుకు దక్కిన కితాబు.

# కోమలి కోరిక

మంచి నిద్రలో హనుమంతరావు కలవరపడి లేచాడు. కలలో అతని భార్య చనిపోయింది. హనుమంతరావు నిజంగా ఏడిచాడు. మెలకువ వచ్చాక కళ్ళు తుడుచుకున్నాడు. కలలో అనుభూతమైన ఏడుపు అతని హృదయాన్ని యింకా స్పందింపజేస్తోంది.

కళ్ళెత్తి చూశాడు.

భారతి కాళ్ళు ముడుచుకు కూర్చుని తనవంకే చూస్తోంది.

భారతి తనవంకే చూస్తూ ఉండడం గమనించి అతను సిగ్గుపడ్డాడు. గబగబా కన్నీళ్ళు తుడుచుకున్నాడు. మరో గంటలో తెల్లవారిపోతుంది.

'బాగా నిద్రపట్టిందా?' అని అడిగింది భారతి.

'ఒళ్ళు తెలీలేదు. నువ్వసలు నిద్రపోలేదా!' అని అడిగాడు అతను.

భారతి నవ్వింది.

'కలత నిద్ర' అని పొడిగా అంది.

హనుమంతరావు భారతి వంకే చూస్తున్నాడు. అయిదేళ్ల తరవాత కూడా భారతిలో అందం వన్నె తరగలేదు. నిద్రలేకపోడం వల్ల ఎరుపెక్కిన కళ్ళు, చెదిరిన ముంగురులు ఆమెకు మరింత అందాన్ని ఆపాదించి పెడుతున్నాయి.

భారతిని ఆ విధంగా చూడడం తప్పని హనుమంతరావుకు తెలియకపోలేదు. అయినా అతనావిధంగా చూడకుండా ఉండలేకపోతున్నాడు.

భారతిని పెళ్ళిచేసుకుని ఉంటే తన బ్రతుకు ఏవిధంగా ఉండేఉండేదో ఊహించడానికి ధైర్యం చాలడంలేదు. ఆవిధమైన ఊహ సాగుతూండగానే అతనా ఊహని నిర్దయగా ఖండించివేశాడు.

హనుమంతరావుకు అకస్మాత్తుగా తాను చదివిన కథొకటి జ్ఞాపకంవచ్చింది.

ఒక అబ్బాయీ అమ్మాయీ రైల్వే స్టేషన్‌లో కలుసుకున్నారు. రైలుబండి రావడానికింకా ఆలశ్యం ఉంది. అబ్బాయిని పిల్లలెంతమందని అమ్మాయి అడిగింది. ఇద్దరని చెప్పాడు. నాకూ యిద్దరే అని అమ్మాయి చెప్పింది. పూర్వాశ్రమంలో వాళ్ళిద్దరూ ప్రేయసీప్రియులు కావడం మూలంగా మనసులు విప్పుకుని యిద్దరూ తమ తమ దాంపత్యాలగురించి ముచ్చటించుకున్నారు. ఈలోగా అబ్బాయి ఎక్కవలసిన రైలుబండి వచ్చింది. అతను అమ్మాయి దగ్గర శలవు తీసుకుని బండి ఎక్కాడు. రైలుబండి కదిలింది. ప్లాటుఫారంమీద అమ్మాయి యిలా అనుకుంది—

'నేను నిజం చెప్పేసినా బావుణ్ణు. ఇంకా నిన్ను నేను ప్రేమిస్తున్నాను— అందికే నేను పెళ్ళిచేసుకోలేదు అని చెబితే రామచంద్రమూర్తి నిజంగా బాధపడతాడని అలా అబద్ధం చెప్పాను. తప్పో ఒప్పో తెలీడంలేదు' అని.


రైలుబండిలో అబ్బాయి కూడా ఆవిధంగానే అనుకున్నాడు.

'శారదకు నిజం చెప్పి ఉండవలసింది. ఒకవేళ ఆమె పెళ్ళిచేసుకుని ఉంటుందని, ఆమెమీది ప్రేమని మరిచిపోలేక నేను పెళ్ళిచేసుకోలేదని చెబితే ఆమె బాధపడుతుందని యిద్దరు పిల్లలని చెప్పాను. పోనీ, ఆమె సుఖంగాఉంటే అంతే చాలు' అని.

ఈకథ జ్ఞాపకంవచ్చి హనుమంతరావు నవ్వుకున్నాడు.

కథలోమాదిరి భారతికికూడా యింకా పెళ్ళికాలేదేమో అన్న అనుమానం మెరుపులా మెరిసి అతని ఒళ్ళు జలదరించింది.

ఒకవేళ నిజంగా భారతికి పెళ్ళికాకపోయినా, తనకిప్పుడు ఒరిగేదేమీలేదు. తనకు నిజంగానే— పెళ్ళి జరిగింది. రోగిష్టి భార్యతో తాను నిజంగానే దాంపత్యసుఖాన్ని



అనుభవించలేక పోతున్నాడు. గొప్పకోసం, పేరుప్రతిష్ఠలకోసం తాను తనని వంచించు కున్నాడు. తన మనసుకి నచ్చిన, తానంటే మెచ్చిన భారతిని చేజేతులా వొదులుకున్నాడు.

'తమరు రాజమండ్రిలో దిగిపోతారు కాబోలు' అంది భారతి. తలూపాడతను.

'నేను ఓ వారంరోజుల్లో హైదరాబాదు వొస్తాను. ఎప్పుడేనా శ్రీమతిని తీసుకుని మా యింటికి రాకూడదూ!'

'తప్పక వస్తాం' అన్నాడతను.

భారతి బెర్తు దిగి, ఒళ్లు విరుచుకుని, హనుమంతరావ్ పక్కన కూచుంది.

అప్పటికింకా సరిగా వెలుగు రాలేదు.

పెట్టెలో మరెవ్వరికీ మెలకువ రాలేదు.

అతని భుజంమీద ఆమె అదివరకు మాదిరి చేయివేసింది.

'హనుమంతరావ్! ఒక్క ప్రశ్న అడగనా!' అని మాటగా, అతని ముఖంలోకి చూచిందామె.

అతనేమి సమాధానం చెప్పలేదు. ఆమె కళ్లల్లోకే చూస్తున్నాడు. అందమైన ఆమెకళ్లల్లో తన అనుమానాలకు ఏ విధమైన సమాధానమూ అతనికి కన్పించడంలేదు.

చిరుచీకటి తెరలు క్రమంగా విడివడి పోతున్నాయి. అనాదినుంచీ అవలీలగా మానవుడిని ఆవరించుకున్న ప్రకృతి అనూచానంగా ఋతుచక్ర పరిభ్రమణంలో విన్ని విధాల ఆడిస్తూనే ఉంది. వెలుగు చీకట్ల తెడుగూపేకల నీడలో మనిషి కప్పుకున్నాడు. కన్నీరు విడుస్తున్నాడు.

భారతి హనుమంతరావుకు మరింత దగ్గరగా జరిగింది. అతని చేతిలోని ఆమె చేయి బిగుసుకుంది.


'నువ్వంటే ఇదివరకు నాకెంత యిష్టమో నీకు తెలుసు. ఎప్పుడూ నీతోనే ఉండాలని తాపత్రయ పడేదాన్ని. నువ్వు కూడా నేనంటే ఎంతో ప్రేమని వ్యక్తం చేసేవాడివి. ఇప్పటికి కూడా నీమీద నాప్రేమ ఏమీ తరిగి పోలేదని నాకు నమ్మకం ఉంది. నువ్వు నమ్మగలవా?' అనడిగింది భారతి.

అతనేమీ మాట్లాడే స్థితిలో లేదు. ఇటువంటి సంఘటన అతనెప్పుడూ ఊహించి ఉండడం. భారతిని యిచ్చి


ముత్యాలవంటి
తెల్లని పలువరస...
సులభమైన డెంటానిక్ పద్ధతి ద్వారా మీరు అందమైన తెల్లని దంతములను, ఆరోగ్యకరమైన చిగుళ్ళను పొందగలరు.
సాదా, మరియు క్లోరోఫిల్ లొంభించును.




బెంగాల్ కెమికల్స్,
డెంటానిక్
ఆంటిసెప్టిక్ టూత్ పౌడర్
కలకత్తా * బొంబాయి * కాన్పూర్ * ఢిల్లీ






కంటి రక్షణకు, అందమునకు
తప్పకుండా దర్బార్ కాజల్
(రిజిష్టర్డ్)
వాడండి




దర్బార్ చాంద్ (కుంకుం) & కాజల్. తయారు చేయువారు
రాంబీర్ కంపెనీ, బొంబాయి-4 (ఇండియా)

కావలెను

జపాన్ అద్దకం చీరలు, టెరిలిన్ సూటింగులు, రెడీమేడ్ ఉడుపులు, శాల్వులు, నైలాన్ సాక్సు, వగైరాలకు ఆర్డర్లు పొందుటకై నెలకు రు. 650 జీతముపై లేక మంచి కమిషన్ పద్ధతిమీద సేల్సుమెన్ కావలెను. శాంపిలుకు వ్రాయండి.

FOREIGN AGENCIES (66)
Post Box 1456, Delhi—6.

పండిత డి. గోపాలాచార్యులవారి
బాలప్రాణ
బిడ్డలకు
రుచికరమైన టానిక్కు
...నుండి ప్రసిద్ధిగాంచినది
ఆయుర్వేదాశ్రమం
ప్రైవేట్ లిమిటెడ్
100 జి.ఎన్.రోడ్ మదరాసు 17

ఏజెంట్లు కావలెను

నెలకు రు. 500 మిగగాని లేక ఉత్కృష్టమైన కమిషన్పైనగాని అద్దకం శిల్కు చీరలు, టెరిలిన్ షర్టులు, పాంట్‌గుడ్డలు, స్టెయిన్‌లెస్ స్టీలు పాత్రలు వగైరాలకు ఆర్డర్లు పొందుటకు ఇండియా అంతటా ఏజంట్లు కావలెను. మా ఉచిత షరతుల కాపీలకు పూర్తి వివరములకు శాంపిల్సుకు వ్రాయండి.

Arvind Agencies (A.P.T. 44)
P. O. Box 1408, Delhi—6.

చేతి గడియారం
రు 6/-లకు మాత్రమే



5 జ్యూయల్సుగల చేతి గడియారం, 5 యేండ్ల గ్యారంటీతో రు. 6/-లకే మా నెయిన్ పద్ధతి ప్రకారము ద్వారా పొందండి. పోస్టేజి రు 1.15 అదనం.

గమనిక : మా హనిమూన్ సెంట్ వ్యాపార అభివృద్ధికై యీ స్కీము ప్రవేశపెట్టబడింది. ఇష్టంలేనివారికి డబ్బు వాపసు చేయబడును.

SWISS WATCH TRADING Co.
P B. 87 (APT) Jullundur City


# కోమలి కోరిక

పూర్వకంగా తాను కొలుస్తున్నాడు. వివాహానికి ముందురోజు ఆమె తన దగ్గిరికి రావడమూ, ప్రాధేయపడడమూ తానెప్పటికీ మరచిపోలేదు. సాధారణంగా స్త్రీలు సర్పాల వంటి వారని, వారిని కాలదన్నితే పగపట్టి ఎప్పటికైనా కాలకూట విషాన్ని రక్తకణాల్లోకి ప్రవేశపెట్టగలరని అతనెన్నో కథల్లో చదివాడు. తనతో పెళ్లి అసంభవం అని తెలియగానే ఆమె తనను ద్వేషిస్తుందనీ, తన వినాశనాన్ని కోరుతుందనీమాత్రమే అతను ఊహించగలిగాడుగానీ తననింకా భారతి మునుపటి ప్రేమతో చూడగలదని అతను ఊహించలేకపోయాడు.

అందుకే సాశ్చర్యంగా ఆమె ముఖంలోకి చూశాడు.

భారతి అతిలాఘవంగా నవ్వింది. సుతారంగా తన వేళ్లని అతని జుట్టులోకి పోనిచ్చింది.

'నువ్వు నమ్మలేవని నాకుతెలుసు నేను అందరిలాంటి దాన్నికాదు. ఏ నిమిషంలో నీతో పరిచయమైందో, అప్పట్నించీ నువ్వుతప్ప నాకీ ప్రపంచంలో మరెవ్వరూ లేరన్న భావం నాలో నాటుకుపోయింది. హనుమంతరావ్! నువ్వెప్పుడు మళ్లీ కనిపిస్తావా అని తహ తహ లాడిపోయాను. మళ్లీ కనిపిస్తావో లేదో నని కలవరపడ్డాను ఇన్నాళ్లకు నా అదృష్టం పండింది. ఇక నిన్ను విడిచి ఉండను.'

భారతి అంటున్న ప్రతిమాటా హనుమంతరావు రక్తంలోకి ఎగబాకుతోంది. చటుక్కున అతను ఆ చేతిని ముద్దు పెట్టుకున్నాడు.

'భారతీ! నేను దురదృష్టవంతుడిని అందుకే నిన్ను పెళ్లిచేసుకోలేక పోయాను' అన్నాడు.

అతనికి తనబాధలోంచి, ఒంటరితనంలోంచి విముక్తి లభిస్తున్నట్టుగా ఉంది. ఇన్నాళ్లుగా ఏ కృత్రిమప్రతిష్ట కోసమైతే అతను తన అభీష్టాన్ని మట్టిపాలు చేసుకొన్నాడో—ఆ ప్రతిష్టకన్నా భారతి చాలా విలువైనదన్న భావం అతనికి కలుగుతోంది.

అతను అగ్నిపర్వతం మాదిరి బద్దలయ్యాడు. ఇంతకాలంగా తనలో దాచుకున్న ఆవేదననంతా భారతితో చెప్పుకోవాలనిపించింది.

'భారతీ! నా దురదృష్టమే నిన్ను నాకు కాకుండా చేసింది. డబ్బుమీది వ్యామోహంకొద్దీ, పేరు ప్రతిష్టలమీది వాంఛకొద్దీ నిన్ను చేజేతులా దూరం చేసుకున్నాను. అందుకు ప్రతిఫలం అనుభవిస్తున్నాను. రోగిష్టిభార్య, రోజూ శిక్షలు పెట్టే జనం, ఏవో పనులకోసం పీడించే మామ...వీళ్లంతా నా మనశ్శాంతి తినేస్తున్నారు. నాకు సుఖంలేదు. శాంతిలేదు. దైహికంగానూ మానసికంగానూ ఆనందం అంటే ఏమిటో తెలీడంలేదు. అయినా బతుకుతున్నాను ఎందుకు బతుకుతున్నానో ఏమో నాకుతెలీదు.'

అతని ఆవేశాన్నిచూసి భారతి సానుభూతిగా నవ్వింది.

'నన్ను చూస్తే జాలేస్తోందయ్యా! పోనీ—ఒక పనిజేస్తావా?' హనుమంతరావు ప్రశ్నార్థకంగా చూచాడు.

'నేను నా జీవితాన్ని వొదులుకుని వొచ్చేస్తాను మనం ఎక్కడికైనా వెళిపోదాం. దేశంలో ఒకమూల ఒకరినొకరు విడకుండా హాయిగా ప్రశాంతంగా బతుకుదాం. నువ్వుంటే నాకింకేం వొద్దు. నీతోడిదే నాకు సర్వమూ.'

హనుమంతరావు కలలోంచి లేచినవాడి మాదిరి నేలకీపోయాడు. చటుక్కున భారతిచేతిని వొదిలేసి దూరంగా జరిగి కూచున్నాడు.

అతని ప్రవర్తనకు భారతి ఆశ్చర్యపోలేదు. చిరునవ్వు నవ్వింది. మెల్లగా దగ్గరకు జరిగి, జాలిగా అతనివంక చూసింది.

'భయపడ్డావా?' అని అడిగింది.

హనుమంతరావు పరీక్షగా ఆమె కళ్లల్లోకి చూసి అన్నాడుగదా—

'ఇప్పుడు నువ్వు నాతో వొచ్చేస్తావా! మించిపోయింది భారతీ! ఇప్పుడు నేను అశక్తుణ్ణి. నా జీవితాన్ని నేను మార్చుకోలేను. కావాలని రూపొందించుకున్న బతుకు రూపాన్ని కావాలన్నప్పుడల్లా మార్చుకోడం సులభంకాదు. నేను దేశంలో ఏమూలనున్నా గాలంవేసి పట్టుకోడానికి చాలంత మామగారికీ చేతి రాజ్యమంతా బలగం ఉంది. నా ప్రాణానికి పడే ఏడ్పు

డానికి నాతో ఏడడుగులు నడిచిన రోగిష్టి భార్యఉంది. లాభం లేదు భారతీ! ఈసారీ విన్ను చేరదీసుకోలేక పోతున్నాను.'

భారతి చాలా వికటంగా నవ్వింది.

'నువ్వు సామాన్యుడివి కాదయ్యా! బతకనేర్చిన వాడివి. ఒక ఆడదానికోసం నువ్వు నీపేరు ప్రతిష్టలనూ, డబ్బునీ వొదులుకోలేవని నాకు తెలుసు. ఇవాళ భారతికోసం నువ్వు చేయిజాపినా ఆ భారతి నీకు అందదు. నువ్వేమైనా మారావో లేదో చూదామని బుద్ధి పుట్టింది. అందుకే యింత ప్రేమ నటించవలసి వచ్చింది.'

హనుమంతరావు ముఖాన రక్తపు చుక్క లేదు. సిగ్గుతో అతను తలదించు కున్నాడు.

భారతి అంతతో అతన్ని వదల్లేదు.

'నాకు డబ్బుమీద వ్యామోహం లేదు. పేరు ప్రతిష్టల కోసం దురాశపడను చరిత్రలో ఎందరో నీలాటివారూ నాలాటి వారూ కన్పిస్తారు. ఎవరూ శాశ్వతంగా విలిచిపోలేదు. నాకిప్పుడు వచ్చిన లోటేమీ లేదు. ఆయన నీలాగా పిరికివారు కాదు నీలాగా స్వార్థపరులు కాదు. నేనంటే ప్రాణం యిస్తారు. హాయిగా సుఖంగా రోజులు గడుపుతున్నాం. మాకిద్దరు పిల్లలు కూడా ఉన్నారు. ఆయన ఎడ్యుకేషన్ డైరెక్టరేట్‌లో ఉద్యోగిగా పనిచేయడం లేదు. ఒక ఎలెక్ట్రికల్ కంపెనీలో డైరెక్టర్‌గా ఉన్నారు. నీ కంటె నాలుగురెట్లు సంపాదిస్తున్నారు. నేనిప్పుడు టీచర్‌గా కూడా చేయడం లేదు.'

భారతి చెప్పడం ఆపి హనుమంతరావు వొంక చూచింది. అతను సిగ్గుతో, అవమానంతో తలదించుకొని కూచున్నాడు.

'నీమీదుండే ప్రేమంతా యిప్పుడు ద్వేషంగా మారిపోయింది. నువ్వు పిరికివాడివని నాకు తెలుసు. నీ-పిరికితనాన్ని మరోసారి రుజువు చేద్దామని చిన్న కోరిక కలిగింది చేవలేని మనిషిని చేసుకోడానికి ఏ ఆడదీ అభిలషించదు. నీ భార్య నిన్ను అందుకే ప్రేమించలేక పోతోంది. అదే రోగం ఆమెకి. నాతో నువ్వు లేచొచ్చి, నలుగురిలోనూ పొందుకున్న నీ కీర్తి ప్రతిష్టల్ని పాడు చేసుకోవొద్దుగాని — నీ భార్యని నీ వెన్ను చేతుల్లోకి తీసుకుని నీ మీద అనురాగం కలిగేట్టు మాత్రం చూసుకో!'

హనుమంతరావు తలెత్తాడు. అతని కళ్ళు వర్షిస్తున్నాయి.

'నువ్వు నా జీవితాన్ని నాశనం చేశావని నేనెప్పుడూ అనుకోను. అలాగే నువ్వు నాకపకారం చేయడానికి ప్రయత్నించావని కూడా ఎప్పుడూ మరిచిపోను. అయినా నువ్వు సుఖంగా వుంటే అంతే చాలు.' అని భారతి తన సీట్లోకి వెళ్లిపోయింది.

చీకటి వెలుగులోకి కరిగిపోతోంది.


హనుమంతరావు చేతులెత్తి భారతికి నమస్కరించాడు.

రాజమండ్రి చేరుకోడానికి బండి వేగంగా పరుగెడుతోంది. ●


# సువాసనలు వెదజల్లే, మీకు సొగసు సమకూర్చే పామోలీవ్ లవెండర్ టాల్క్

మీకు నచ్చే సువాసనలు మీ కోసం తిరిగి సృష్టించ బడ్డాయి! ప్రపంచ సౌందర్య కేంద్రాలనుంచి. గతంలో సులభంగా దిగుమతి అయ్యే సువాసనల గురించి మీరు ఇక కలలు గంటూ కూర్చో నక్కర్లేదు. ఈ నాడు పామోలీవ్ లవెండర్ టాల్క్‌తో, దానిలో కలసిన సువాసనలతో మిమ్మల్ని ముంచెత్తుకో గలరు. పామోలీవ్ లవెండర్‌ను వళ్లు అంతా జల్లుకొని సొగసుగా వుండండి.

**పామోలీవ్ లవెండర్ టాల్క్‌తో ఎప్పుడూ తాజాగా పరిమళ లావణ్యంగా వుండండి**




**ఇంకా, పామోలీవ్ టాల్క్ డీలక్స్ 17 మనోహరమైన సువాసనలు కలిగి ఉన్నది**